# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12గురువారం 05 డిసెంబర్ 2024

Digital Edition


## అమిత్ షాను కలిసిన ప్రియాంకాగాంధీ..



ప్రజా గొంతుక డెస్క్ వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంకాగాంధీ నేతృత్వంలోని కేరళ ఎంపీల బృందం.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమావేశం అనంతరం ప్రియాంక మీడియాతో మాట్లాడారు.. వయనాడ్ విలయం కారణంగా పూర్తి విధ్వంసమైందన్నారు. సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవాలని ప్రధాని మోడీని, హోంమంత్రి అమిత్ షాను కోరినట్లు తెలిపారు. నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు బాధితులకు ఎలాంటి సాయం అందలేదన్నారు. బాధితులకు ఎలాంటి సందేశాన్ని పంపిస్తున్నారని పశ్నించారు. రాజకీయాలకు అతీతంగా సాయం అందించాలని కోరారు. కేరళ ఎంపీలందరి తరపున ఇచ్చిన వినతిని సీరియస్‌గా తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు ప్రియాంక తెలిపారు.జూలై 30న వయనాడ్‌లో భారీ విపత్తు సంభవించింది. కొండచరియలు విరిగిపడి 231 మంది ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలపై గురువారం సాయంత్రంలోగా అప్‌డేట్ చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. పుంఛిరిమట్టం, చూరల్‌మల, ముండక్కై మూడు గ్రామాల్లో విస్తృతమైన నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ బాధిత ప్రాంతాల్లో పర్యటించినప్పటికీ ఇంతవరకు చెప్పుకోదగ్గ సాయం అందలేదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.




## హైదరాబాద్ కు గూగుల్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంత్ సర్కార్ ఏడాది పాలన పూర్తయ్యే క్రమంలో.. నూతన శకానికి నాంది పలికింది. ఏకంగా గూగుల్ సంస్థతో ఒప్పందాన్ని ఏర్పరచుకొని, హైదరాబాద్ నగరం వైపు ప్రపంచం చూసేలా సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం గూగుల్ సీఐఓ రాయల్ హాన్సెన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటుచేసే పలు సంస్థల గురించి వారిద్దరి మధ్య చర్చలు సాగాయి. దీనితో తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ సిద్ధమైంది.హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు నేడు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఇటీవల యూఎస్ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు సీఎం వరాల జల్లు.





ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లిపెద్దపల్లి జిల్లా పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,సీఎం రేవంత్ రెడ్డి, వరాల జల్లుకురిపించారు.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ వికాసం విజయో త్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. రూ.1000కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. యువ వికాస సభను జ్యోతి ప్రచురణ చేసి ప్రారంభించారు.

అనంతరం 9వేల మంది నిరుద్యోగులకు నియామకపు పాత్రలు అందించే కార్యక్రమంలో పదిమంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఏడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ముఖ్య మంత్రి బహిరంగ సభకు జిల్లా నుండి లక్ష మందికి పైగా జనం తరలివచ్చారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసిందివెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు :జిల్లా పరిధిలో చేపట్టే రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 82 కోట్ల రూపాయలతో నిర్మించే పెద్దపల్లి బైపాస్ రోడ్డు, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు, జిల్లా కేంద్రంలో రూ.5 కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణంతోపాటు,రామగుండం నియోజక వర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి, రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించారు.జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపా లిటీల పరిధిలో రూ. 51కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులు,కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ.25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ.7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు, రూ.6 కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ.5 కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు, రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి, మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను ప్రారంభిం చారు. 2.45 కోట్ల రూపాయలతో నిర్మించే గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రికి, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను ప్రారంభిం చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.9 వేల మందికి నియామక పత్రాలు,యువజన వికాస విజయోత్సవ సభలో 9వేల మంది నిరుద్యోగులకు నియామకపు పత్రాలు సీఎం అందించనున్నారు. 500మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్- 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారు.4 పోలీస్ స్టేషన్లు, ఆర్టీసీ డిపో మంజూరు.జిల్లా పర్యట నకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పోలీస్ స్టేషన్లో తో పాటు పెద్దపల్లికి ఆర్టీసీ డిపో మంజూరు చేశారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన పెద్దపల్లిలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్ల తో పాటు నూతనంగా పెద్దపల్లి రూరల్, ఎలిగేడు పోలీస్ స్టేషన్లను మంజూరు చేశామని, జీవో సైతం విడుదల చేశామన్నారు.

## ఇక వైసీపీ పోరుబాట షురూ ....




ప్రజా గొంతుక డెస్క్ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వైసీపీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం ముగిసింది.. ఈ సమావేశంలో పోరుబాట కార్యాచరణ ప్రకటించారు వైఎస్ జగన్..రైతు సమస్యలపై డిసెంబర్ 11న ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రం ఇవ్వనుంది వైసీపీ.. డిసెంబర్ 27న కరెంట్ ఛార్జీలపై ఆందోళనకు పిలుపునిచ్చారు.. కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఈ ,సీఎం డి కార్యాలయాలకు ర్యాలీలు నిర్వహించాలని.. విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని వైసీపీ నిర్ణయించింది.. ఇక, జనవరి 3న ఫీ రీయింబర్స్ మెంట్ కోసం వైసీపీ పోరు బాట నిర్వహించనుంది.. విద్యార్థులతో కలిసి కలెక్టర్లకు వినతి పత్రం ఇవ్వనున్నారు.. రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీలు, ఫీజు రియింబర్స్‌మెంట్‌పై వైసీపీ పోరుబాట కార్యాచరణ ప్రకటించారు వైఎస్ జగన్..తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు హాజరయ్యారు..

## మంత్రి లోకేష్ ను కలిసిన ఆర్టీసీ డ్రైవర్






ప్రజా గొంతుక డెస్క్ డ్యూటీలో ఉండగా దేవర సినిమాలోని పాటకు స్టెప్పులు వేసి సస్పెన్షన్ కు గురైన తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. తన సస్పెన్షన్ రద్దుచేయించి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన మంత్రి లోకేష్ ను కుటుంబంతో సహా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 24న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యలో కర్రల లోడ్ ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సును నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికులకు వినోదం పంచడానికి సరదాగా కాసేపు దేవర సినిమాలోని పాటకు డ్యాన్స్ వేశాడు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 04:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి లచ్చయ్య కు 60 వేల సీఎం రిలీఫ్ పండు చెక్కులను బుధవారం దామోదర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డికి స్థానిక నాయకులు, లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పిల్లి శివకుమార్, మాజీ ఎంపీటీసీ నాగమణి బాలేష్, మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామిదేవాలయంలో అభిషేక మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం అయ్యప్పస్వామి మూల విరాట్టుకు అర్చకులు రవీందర్ ఆచార్యుల సారధ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీపం,మహా నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనము గావించి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వరంగల్,ఖమ్మం,మంచిర్యాల జిల్లాల్లో స్వల్ప భూకంపం...

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా,ఉమ్మడి ఖమ్మం జిల్లా, మంచిర్యాల జిల్లా లోని పలు ప్రాంతాల్లో ఈ రోజు ఉదయం 7.28 గంటలకు, దాదాపు 5 నుండి 15 సెకండ్ల వరకు స్వల్పంగా కంపించిన భూమి.. భూ ప్రకంపనలు రావడంతో భయాందోళనలో స్థానికులు,ఇండ్లలో నుండి బయటకు వచ్చారు..ఉదయాన్నే భూకంపం సంభవించింది అని తెలంగాణ మొత్తం పెద్ద ఎత్తున చర్చనీయాంశం అవుతుంది.ధృవీకరించిన సంస్థఈరోజు ఉదయం 7:28గంటలకు తెలంగాణలో రిక్టర్ స్కేల్పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది:ఏనేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ..

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 04 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గంగాయ్య పల్లి గ్రామానికి చెందిన బందెల నర్సింలు చెందిన గౌరవ శాసన సభ్యులు వాకిటి సునీతాలక్ష్మారెడ్డి కృషి వల్ల మంజూరైన 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం రోజున లబ్ధిదారునికి అందచేయడం మండల బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు తాటి పవన్ కుమార్ గుప్తా అందించారు ఈ కార్యక్రమంలో తలారి యాదగిరి, ఎండీ హుస్సేన్,తలారి సురేష్, జలుగురు అర్జున్,తలారి క్రిష్ణ తదితరులుతదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మామిడిగూడెం గ్రామంలోని అంగన్వాడీ పిల్లలకు నూతన యూనిఫార్మ్ దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై.చిన్నారులకు దుస్తులు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు సిబ్బంది చిన్నారులు ఎమ్మెల్యే కి పూలతో ఘనస్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులుచీమల మురళి,సత్యాలు, సీతాపతి బాబు మండల సంబధిత పంచాయతీ అధికారులు,అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీ.ఎస్పీ.చర్ల మండలం అధ్యక్షులుగా చల్లగుండ్ల సతీష్ చౌదరి నియామకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండల బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జిగా సామల ప్రవీణ్ నియామకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తడికల శివకుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రయోజనం కొరకు సర్వజన హితాయా సర్వజన సుఖాయా అనే నినాదంతో బెహన్ జి కుమారి మాయవతి నాయకత్వంలో ముందుకెళ్తున్న రాజకీయ వేదిక ఇది అని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేద వర్గాలు అందరూ కూడా బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక పరివర్త ఉద్యమంలో భాగస్వామ్యులు అవ్వాలని అన్నారు.అనంతరం చల్లగుండ్ల సతీష్ చౌదరిని పార్టీలోకి ఆహ్వానించి చేర్చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ నిర్మాణంలో భాగంగా చల్లగుండ్ల సతీష్ చౌదరిని చర్ల మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగిందనీ అదేవిధంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చర్ల మండల పార్టీ ఇన్చార్జిగా సామల ప్రవీణ్ నీ నియమించడం జరిగిందనీ అదేవిధంగా నియోజకవర్గ కోశాధికారిగా తుమ్ముగూడెం మండలం పార్టీ ఇన్చార్జిగా కొప్పుల నారాయణ ని నియమించడం జరిగిందనీ అన్నారు పార్టీలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ చౌదరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# సుల్తానాబాద్బిజెపినాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్




పెద్దపల్లిలో జరుగుతున్నా ప్రజాపాలన నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభ ఏర్పాటు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం,ఈవిషయాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి ప్రతిపక్ష పార్టీ నాయకుల గొంతునొక్కుతూ, పెద్దపల్లిలో జరుగుతున్న కాంగ్రెస్ బహిరంగసభకు ముందు అర్ధరాత్రి సుల్తానాబాద్ బిజెపి, ఎబివిపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమముగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ, బిజెపి నాయకులను అక్రమ అరెస్ట్ లు చేసి నాయకులపై కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని, అక్రమ అరెస్ట్ లకు భయపడే సమస్యే లేదని వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఎలవేని తిరుపతి, లఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిట్టవేని సదయ్య, బిజెపి బీజేవైఎం జిల్లా కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బొట్టు శేకర్ మాస్టర్, ఏబీవీపీ నగర కార్యదర్శి మెరుగు సిద్దార్థ, పట్టణ జాయింట్ సెక్రెటరీ పెరుక వినయ్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.



# కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్ బాబు...

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, సోదరుడు పొనగంటి బుచ్చయ్య పటేల్( 63) బుధవారం రోజున ఉదయం అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడవగా బుచ్చయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు.అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని పొన్నగంటి మల్లయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# వోడితల ప్రణవ్ నాయకత్వంలో భారీగా తరలిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు..



– పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభ..– సభకు కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు యువత రైతులు. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ,నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు ఆందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత,రైతులు,కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది.నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని,రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. ప్రణవ్ తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశిని కోటి, దొంత రమేష్, లతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా అధ్యక్షునిగా కంచుకొమ్ముల రాజశేఖర్ నియామకం

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయూం

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్4) సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా కంచు కొమ్ముల రాజశేఖర్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయూం బుధవారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వికలాంగుల సామాజిక, ఆర్థిక రాజకీయ సమానత్వ లక్ష్య సాధనే ధ్యేయంగా " తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి టి ఆర్ వి ఎస్" రూపుదిద్దుకుందన్నారు.వికలాంగుల హక్కులు, సంక్షేమం కోసం జాతీయ, రాష్ట్రస్థాయిలో అనేక ఉద్యమాలు నిర్వహించి వికలాంగుల హక్కుల చట్టం -2016 తో పాటు రాష్ట్రంలో పింఛను పెంపు ఉద్యోగ, ఉపాధి, సమస్యలు సాధనే లక్ష్యంగా తదితర ఎన్నో విజయాలు సాధించే దిశగా అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని తెలిపారు.ఆత్మగౌరవం, హక్కులు, సంక్షేమానికి నిరంతర కృషి ద్వారా వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపెందుకు "టి ఆర్ వి ఎస్" ధ్యేయంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో వికలాంగులందరిని ఐక్యం చేసి ముందుకు నడిపించే ఈ మహత్తర కృషిలో భాగస్వామ్యం చేయాలనే సంకల్పంలో టి ఆర్ వి ఎస్ ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునికి ఎన్నికైన కంచు కొమ్ముల రాజశేఖర్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అదేవిధంగా తనపై నమ్మకంతో తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయూం కు కృతజ్ఞతలు తెలిపారు.




# ఏబివిపి సూర్యాపేట నూతన పట్టణ కార్యవర్గం ఎన్నిక

ఏబివిపి సూర్యాపేట పట్టణ కార్యదర్శిగా నవీన్
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్4) సూర్యాపేట:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం నూతన కమిటీ ఎన్నికైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత విద్యార్థి పరిషత్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ 1949,జూలై, 9 న కేవలం 5 మంది విద్యార్థులతో ప్రారంభమై 2024 నాటికి 55 లక్షల మంది విద్యార్థులతో ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా బలోపేతమైందన్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తూ విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తూ గత 75 సంవత్సరాలుగా కళాశాల క్యాంపస్ ను ఆధారం చేసుకుని పనిచేస్తుందని తెలిపారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ నూతన నగర కమిటీని అఖిల భారత విద్యార్థి పరిషత్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ వడ్లకొండ వేణు ప్రకటించారు. సూర్యాపేట పట్టణ కార్యదర్శిగా నవీన్ సంయుక్త కార్యదర్శిగా ప్రవీణ్, వికాస్ ఉపాధ్యక్షుడిగా భరత్, శివశంకర్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా మహేష్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా నందు, ఖేల్ కన్వీనర్ గా ఏలియా, టెక్నికల్ కన్వీనర్ గా గోపి, నగర కార్యవర్గ సభ్యులుగా వేణు, జగన్,నాగరాజు గణేష్ ఎన్నికయ్యారు.

# దిగి వస్తున్నబంగారంధరలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




తెలంగాణలో బంగారం ధరలు ఎప్పుడూ పరుగులు తీస్తూనే ఉంటాయి. ఒకసారి పరుగు అందుకుంటే వాటిని ఆపడం కష్టమే. ధరలు పెరగడం ప్రారంభించిన తర్వాత ఆగడం అనేది సాధారణంగా జరగదు. కాలంతో సంబంధం లేకుండా, సీజన్ తో నిమిత్తం లేకుండా బంగారం, వెండి కి ఉన్న డిమాండ్ ను బట్టి ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతూ ఉంటాయి. అయితే బంగారం ధరలు పెరిగాయని ఎవరూ కొనుగోలు చేయకుండా ఆగరు. ఎందుకంటే బంగారాన్ని సొంతం చేసుకునే వారు ఈ జనరేషన్ లోనూ ఎక్కువగా కనిపిస్తున్నారు.బంగారం అంటే అందంతో పాటు ఐశ్వర్యం కూడా మహిళలు భావిస్తారు.తమ వద్ద ఎంత బంగారం ఉంటే అంత ఐశ్వర్యం ఉంటుందని నమ్ముతారు. అందం కూడా బంగారు నగలతోనే ఇనుమడిస్తుందని భావించే వారు ఈ కాలంలో కూడా యువతులు ఉండటంతో బంగారం అమ్మకాలపై జనరేషన్ గ్యాప్ పెద్దగా ప్రభావం చూపడం లేదు.పైగా ధరలు పెరగడంతో కొనుగోళ్లు ఆగలేదు. ప్రజల కొనుగోలు శక్తి కూడా అదే స్థాయిలో పెరగడం కూడా బంగారం, వెండి అమ్మకాలు నిలకడగానే కొనసాగడానికి కారణాలుగా చెబుతున్నారు.అదే సమయంలో పెట్టుబడి పెడితే బంగారం నష్టం తెచ్చిపెట్టదన్న నమ్మిక కూడా బలంగా ఉంది.బంగారం ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరిగాయి. కానీ అదే సమయంలో సీజన్ కూడా నడుస్తుంది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడయిన తర్వాత బంగారం ధరలు కొంత తగ్గినా మళ్లీ పరుగు ప్రారంభించాయి.అందుకే బంగారం, వెండి ధరలను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ కొనుగోలు చేయడం అలవాటుగా మార్చుకున్నారు.దేశంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. వెండి ధరల్లో కూడా స్వల్ప తగ్గుదల కనిపించింది.హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 70,890 రూపాయలుగా ఉంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 77,340 రూపాయలుగా నమోదయింది.

# తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల సంఖ్యను పెంచేందుకు తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నది.చక్కటి ఆఫర్లను అందిస్తూ ఆక్యుపెన్సీని పెంచే ప్రయత్నం చేస్తున్నది.ముఖ్యంగా తెలంగాణ ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు తీసుకున్న తర్వాత రకరకాల క్రేజీ ఆఫర్లను తీసుకొస్తున్నారు. ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.అంతేకాదు,సోషల్ మీడియా ద్వారా ప్రజలతో టచ్ లో ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు. సామాజిక అంశాల గురించి స్పందిస్తుంటారు.తాజాగా ఓ చక్కటి ఆఫర్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది తెలంగాణ ఆర్టీసీ. తక్కువ ధరకే మెట్రో డీలక్స్ పాస్ ను అందిస్తోంది. ఇంతకీ ఆ పాస్ ప్రత్యేకతగ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణిం చేందుకు తక్కువ ధరలో మంత్లీ పాస్ తీసుకొచ్చింది తెలంగాణ ఆర్టీసీ.ఈ పాస్ ను కేవలం రూ.1450 కే అందిస్తున్నారు. ఈ పాస్ తీసుకున్న వాళ్లు నెలంతా అన్ లిమిటెడ్ గా ప్రయాణం చేసే అవకాశం ఉంది. హైదరాబాద్ పరిధిలో ఉంటూ రోజూ బస్సు ప్రయాణం చేసే వారికి సౌకర్యంగా ఉంటుంది. ఈ పాస్ తీసుకున్న వాళ్లు ఏసీ బస్సులు మినహా మిగతా అన్ని బస్సుల్లో ప్రయాణించవచ్చు.అంటే, మెట్రో ఎక్స్ ప్రెస్,ఎక్స్ ప్రెస్,ఆర్డిరీ బస్సుల్లోనూ వెళ్లవచ్చు.అంటే ఈ పాస్ తీసుకోవడం వల్ల రోజుకు రూ. 48 రూపాయలు మాత్రమే చెల్లించినట్లు అవుతుంది.ఈ పాస్ ఉంటే ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లవచ్చు అంటున్నారు తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్.అటు ఈ మెట్రో డీలక్స్ బస్ పాస్ ఉన్న వాళ్లకు తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేక రాయితీ ఉంటుంది.జిల్లాల్లో ప్రయాణం చేసే సమయంలో ప్రతి టికెట్ మీద 10 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్**







మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి మల్లు నందిని విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత, మాజీ ఎంపీపీ మెండెం లలిత మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకట్ రమణ నాయక్ బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య సేవాదళ్ అధ్యక్షుడు అధూరి శీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ మువ్వా వెంకయ్య బాబు పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు బండారు నరసింహారావు, మోదుగు బాబు గద్దల విజయ్ మైలవరపు చక్రి కోట డేవిడ్ కోట నాగరాజు కాంగ్రెస్ నాయకులు పత్తిపరపు సంగయ్య జాకీర్ హుస్సేన్ మొండితోక సుధాకర్ చేకూరి నాగార్జున యన్నం కోటేశ్వరరావు అల్లాడి గోపాలరావు సంపసాల రామకృష్ణ వనమా పిచ్చియా సూర్యదేవర కోటేశ్వరరావు పగిడిపల్లి డేవిడ్, తోట సాయి సజ్జ ప్రసాద్ ఆవుల శీను, సురేష్ దూదేకుల జానీ నూర్ మొహమ్మద్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఆయేషా కమల్ మైలవరపు శ్రీలక్ష్మి బాహటం వనజ రూతమ్మ గద్దల రాణి వనపర్తి కళావతి మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ట్రెక్కింగ్.

మెదక్,పోచారం అభయారణ్యంలో విద్యార్థులకు అవగాహన డీఎఫ్ఓ ఎం. జోజీ.ప్రజాగొంతుక( మెదక్ ప్రతి నిది):








మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో డీఎఫ్ఓ ఎం. జోజీ ఆధ్వర్యంలో బుధవారంఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో నాలుగో రోజులో భాగంగా బీవీఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, అక్షర పాఠశాల విద్యార్థులతో సైక్లింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు.నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, నర్సాపూర్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అటవీ ప్రాంతం, ఇతర అటవీ కార్యకలాపాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, మంటల నివారణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పోచారం డిబిసిలో...వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం -2024 సందర్భంగా మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు.ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ జోజి మాట్లాడుతూ ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 9వ తేది వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో . ఎఫ్ఆర్ఓ ఏ.మనోజ్ కుమార్, ఎఫ్ఎస్ఓ ఎ.స్రవంతి, బీట్ ఆఫీసర్లు రాము, ప్రియాంక, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు నందినమ్మ జన్మదిన వేడుకలు

వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన భాగం నాగేశ్వరరావు... ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







కాంగ్రెస్ ది ప్రజలు మెచ్చిన పాలన.బోనకల్ మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. గోవిందపురం ఏ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు నందిని విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని బోనకల్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మండల నాయకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగం నాగేశ్వరరావు మాట్లాడుతూ నందిని విక్రమార్క అమ్మ ఫౌండేషన్ స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, యువతను విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలుసార్లు క్రీడా పోటీలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రజలతో మమేకమవుతూ ప్రజా అవసరాలు తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న నందిని విక్రమార్క ప్రజల్లో సుస్థిర స్థానం సాధించుకున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి భట్టి విక్రమార్క తోనే సాధ్యమన్నారు. అందుకు నిదర్శనం అప్పుడూ ఇప్పుడు ఆయన చేపట్టిన చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలేనని అన్నారు. మండలంలో ఎక్కడో మారుమూల ఉన్న గోవిందాపురం ఏ గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేసి భట్టి విక్రమార్క గ్రామంలో వెలుగులు నింపారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎల్లలు లేని ప్రజా అభిమానం కృతజ్ఞత సాధించుకున్న నాయకులుగా భట్టి విక్రమార్క నందినమ్మలను వర్ణించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ మండల పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు యువజన నాయకుడు బిపి నాయకులు కర్నాటి కోటి గోవిందాపురం ఏ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు ఇంకా అనేకమంది నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నందినమ్మ జన్మదిన వేడుకలు

నందినమ్మ మా తలైవి మా తల్లివి ప్రస్తుత తరానికి తను ఒక స్ఫూర్తిదాయక నాయకురాలు.
బీపీ నాయక్ ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్. ప్రతినిధి మంద అశోక్







బోనకల్ మండల కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కమల్లు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల కేంద్రంలో నాడు కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లుల సంయుక్త ఆధ్వర్యంలో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో మరియు ఖమ్మం బోనకల్ కూడలి లో భారీ అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటూ మా అందరికీ తల్లి సమానురాలైన నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అత్యంత సంతోషంగా ఉందని మా అందరికీ పండుగ రోజుని ప్రస్తుత తరానికి తనొక స్ఫూర్తిదాయక నాయకురాలని, మమ్మల్ని అందరినీ నడిపించేటప్పుడు తను ఒక తలైవి. మమ్మల్ని అందరినీ ప్రేమించేటప్పుడు తను ఒక తల్లివి అని ప్రజలందరూ చెప్పడం వారి పట్ల ప్రేమ, ఔదార్యాన్ని తెలియజేస్తుంది అన్నారు.రాబోయే రోజుల్లో వారు మరింత చురుకుగా అత్యంత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజల కోసం పోరాటానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిసిసి కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ మండల అధ్యక్షులు దుర్గారావు గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీను, మాజీ సర్పంచ్ సైదా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భద్ర నాయక్ మాజీ ప్రజాప్రతినిధులు వివిధ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులుమహిళా కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు భట్టి నందినమ్మ అభిమానులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో ఘనంగా మల్లు నందిని పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య మల్లు నందిని కి మండల కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ కమిటీ తరఫున పిసిసి మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్.మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి.కిసాన్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఇందలగోపాల బుచ్చిబాబు.సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి.సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి వీరభద్రం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు సోడి చలపతి,ఎస్ సి సెల్ మండల నాయకులు తోటమల్ల వరప్రసాద్,మాజీ ఎంపీటీసీ మడకం పద్మజ.పటేల్ వెంకటేశ్వర్లు.వెంకట్ రాజా. పొగాకు సత్తిబాబు.సురేష్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ను పునరుద్ధరించాలి

వరికుప్పల మల్లేశం బిఆర్ఎస్ జిల్లా నాయకులు.



వలిగొండ నవంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా లోని వలిగొండ మండలం సంగెం.గ్రామంలోగత కొంతకాలంగా పోస్ట్ ఆఫీస్ సేవలు లేనందున ఆ గ్రామ వృద్ధులు పెన్షన్ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు గ్రామంలో వయోవృద్ధులు పెన్షన్ దారులు 600 మంది ఉన్నారని జనాభా 5000 మంది 2600. వందల ఓటర్ల జనాభా ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి పోస్ట్ ఆఫీస్ ను పునరుద్ధరించి వృద్ధులను పెన్షన్ దారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్చక ఆత్మీయ సమ్మేళన సంఘం ఆధ్వర్యంలోవన సమారాధన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిత్య ధూప దీప నైవేద్య అర్చక ఆత్మీయ సమ్మేళన సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమంభూర్గంపాడు దగ్గర పాములేరు సమీపంలో జిల్లా అధ్యక్షులు అంజనీ కుమార్ శర్మ.ఉపాధ్యక్షులు రాజగోపాల్ ఆచార్యులు. ప్రధాన కార్యదర్శి పురాణంకిరణ్ కుమార్. సుమన్ కుమార్ శర్మలు కోశాధికారి ప్రసాదశాస్త్రి మరియు దుమ్ముగూడెం ఈసీ నెంబర్ రాఘవశర్మ. ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశసమక్షంలో వన సమారాధన కార్యక్రమం సాంస్కృత తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# జమ్మికుంట పట్టణంలోని 23వ వార్డులో ఎక్కడ చెత్త అక్కడే..

పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు..
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్





జమ్మికుంట పట్టణంలో గల 23 వ వార్డులో కనీసం మున్సిపల్ కార్మికులు కన్నెత్తి కూడా చూడడం లేదు గత వారం 10 రోజుల నుండి ఎక్కడ వేసిన చెత్త అక్కడే పేరుకుపోయి ఉంటుంది ఇటువైపుగా వచ్చిన పారిశుద్ధ కార్మికులను శుభ్రం చేయమని అడగగా ఆ కాలనీ మాది కాదు అటువైపు వేరే వారు ఉంటారు అని చెప్పి వెళ్ళిపోతున్నారు. ప్రతిరోజు ఉదయం అదే కాలనీ వైపు నుంచి పారిశుద్ధ కార్మికులు వెళుతూ ఉంటారు కానీ కనీసం కన్నెత్తి కూడా చూడరు. కాలనీ ప్రజలు కార్మికులకు చెప్పిన కూడా పట్టీ పట్టనట్టుగా వెళ్ళిపోతుంటారు.ఈ వీధిలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి ఉండడం జరుగుతుంది.దీనివలన దోమలు ఎక్కువ ఆయి ఇండ్లలోకి దూరి కాలనీ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ కాలనీలో ఒకవైపు గృహాలు ఒకవైపు వ్యవసాయ మార్కెట్ ఉండడం వలన ఇటువైపు కన్నెత్తి చూసే వారు లేరు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి శానిటైజెషన్ చేపించి పరిశుభ్రతగా చేపించాలని కాలనీవాసులు వాపోతున్నారు.

# ఆర్టీసీ బస్సుల సంఖ్య ను పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

ఆర్టీసీ బస్సుల సంఖ్యని మరియు సర్వీసుల సంఖ్యని పెంచాలని ప్రయాణికులకు బస్సు ప్రాంగణం నందు సౌకర్యాలు కల్పించాలని మధిర మరియు వైరా లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో బస్ ప్రాంగణముల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ నందు మనువాద కుల భోజనాలు వద్దు మానవియమైన జన భోజనాలు చేద్దాం అని కరపత్రాల ప్రసారం మరియు గ్రూప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య వైరా డివిజన కార్యదర్శి కె అర్జునరావు మండల కార్యదర్శి ఎలదండి బాబు తూటికుంట్ల అంగన్వాడీ టీచర్ మరియు ఆయా బండారు భద్రయ్య కె దర్గయ్య ప్రతాప్ నాయకులు బద్రి హనుమంతరావు సుందర్ రావు ప్రభాకర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.











# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 04:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు సందర్శించారు. కస్తూరిబాలో నెలకొన్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొంతన్‌పల్లిలోఆర్థికసహాయం చేసిన వెంకట్రామిరెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 04:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంనికి చెందిన ఉప్పరి సుశీల కోది రోజుల క్రితం అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రజా సేవకులు శివంపేట మండల పాక్స్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి వారి కుటుంబానికి 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలుగా అండగా ఉంటానని చెప్పడం జరిగింది.ఈకార్యక్రమంలో రాయాలి యాదగిరి పెంటం శేఖర్ జంగమ్ నర్సింలు కుమ్మరి లక్ష్మయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలు లేని సమాజం కోసం సదస్సు ఆశ్రిత కమ్యూనిటీ కేర్ పోగ్రామ్

18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం
వి. పర్వతాలుప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్‌లోని 25 బస్తీల పేరెంట్స్ కలెక్టివ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆశ్రిత కమ్యూనిటీ కేర్ పోగ్రామ్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆసియా సుల్తాన్ హెచ్.ఎం,ఐసిడిఎస్ అధికారి భానుమతి హాజరై, బాలల సమగ్ర అభివృద్ధి తల్లిదండ్రుల బాధ్యతపై ఆధారపడి ఉందని వివరించారు.వి. పర్వతాలు ముఖ్య వక్తలుగా మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, దీనిని నివారించేందుకు తల్లిదండ్రులు, సమాజం కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. వివిధ బస్తీల నుంచి వచ్చిన తల్లిదండ్రులను ఉద్దేశించి, బాల్య వివాహాలు రహిత సమాజాన్ని నిర్మించడం ద్వారా బాలికల భవిష్యత్తుకు బలమైన ఆధారాలను అందించవచ్చని పర్వతాలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చంద్రకళ, ఆశావర్కర్లు, ఆశ్రిత సిబ్బంది రాజేశ్వరి, నాగమణి, లత పాల్గొన్నారు. తల్లిదండ్రులకు బాల్య వివాహాల నిషేధం, దాని ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు చర్చలు నిర్వహించబడాయి. చివరగా, పాల్గొన్న అందరికీ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం సమాజంలో బాల్య వివాహాల సమస్యను ఎదుర్కొనే దిశగా విజయవంతమైన ముందడుగుగా నిలిచింది.





# కేజీబీవీఉద్యోగులసమస్యలను పరిష్కరించాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 04:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల వద్ద కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగులు మాట్లాడుతూ,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, టైం స్కేల్ ఇచ్చి కనుబద్రికరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆందోళనలో భాగంగా మండల కేంద్రంలో ని కేజీబీవీ విద్య వనరుల కేంద్రం ముందు బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇటికాల రమేష్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి సమగ్ర ఉద్యోగులు ఈనెల తొమ్మిదో తేదీ నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెలో విద్యాశాఖలోని అన్ని విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ నెల 6 7వ తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగి నిరాహార దీక్షకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కనీస వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల తో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి సమగ్ర శిక్ష అసోసియేట్ అధ్యక్షుడు యాట వెంకట్ రమేష్ సి ఆర్ టి లు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు



# మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 04

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను విడుదల చేయాలని కార్మికురాలు రాధమ్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు రోజు వెయ్యి రూపాయల ఖర్చు వస్తుందని పాఠశాల ప్రారంభమైనప్పటినుండి మధ్యాహ్నం భోజనం బిల్లులు ప్రభుత్వం నుండి ఎలాంటి బిల్లులు అందలేదని మా సొంత డబ్బులతో పిల్లలకు నాణ్యమైన భోజనం పెడుతున్నామని ఇకనైనా పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఇటు డబ్బులు రాక అప్పులు చేసి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నామని ప్రభుత్వాధికారులు స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.



# విద్యార్థులను పొట్టన పెట్టుకుంటరా?బీఆర్ఎస్ జిల్లా నాయకులు శంకర్ మాదిగ ఫైర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో మంది పేద విద్యార్థులను పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శంకర్ మాదిగ విమర్శించారు. అచ్చంపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గురుకులాలు స్వర్ణయుగంలా కొనసాగిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకులను నిర్బంధించినంత మాత్రాన పోరాటం ఆగదని హెచ్చరించారు.గురుకులాల్లో దుర్మార్గంగా ఆంక్షలు విధించడం సిగ్గుచేటని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో రాష్ట్రంలో 48 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శంకర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 11 నెలల పాలనలో గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు కనీసం నీటివసతి కూడా లేదని,నాణ్యమైన భోజనం అందించడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కొర్ర వంశీ నాయక్,నాయకులు రాకేష్, రవి,రాజు,జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సబ్బని కృషి..

**- హుజూరాబాద్ రాజకీయాల్లో నిత్యం కేంద్ర బిందువుగా సామాజికవేత్త - యువత క్రీడల్లో రాణించాలని సందేశం.. తన వంతుగా ఆర్థిక సాయం**

**ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్**







హుజూరాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకట్.. నిత్యం వేల మందికి ఆపదలో అవసరమైన రక్తాన్ని అందించడంలో ముందుంటారు. రక్తదానంలో రారాజుగా పేరు గాంచి.. బలమైన యువ నెట్‌వర్క్ కలిగిన ..వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో నిత్యం కేంద్ర బిందువుగా మారుతున్నారు. సంప్రదాయ రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా భిన్నమైన శైలిలో ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశంతో నిత్యం ప్రజల కోసం కార్యక్రమాలు చేపడుతున్నారు ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ "సబ్బని వెంకట్". సరికొత్త రాజకీయాలకు నాంది పలుకుతూ.. ప్రజా సమస్యలపైన తన గళం వినిపిస్తున్నారు. సామాన్యుడి 'వాయిస్'గా తన వాయిస్‌ను ప్రభుత్వానికి వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజలకు మౌలికంగా అవసరమైన పనులు చేయాల్సిందేనని కోరుతూ.. ఆ విషయాలపై స్థానిక లీడర్లు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నలను సంధిస్తున్నారు. అభివృద్ధికి అడుగులు పడాల్సిందేహుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు బలంగా పడాలని కాంక్షించే వ్యక్తిగా సబ్బని వెంకట్ ముందు వరుసలో ఉన్నారు. అందుకే సందర్భం దొరికిన ప్రతిసారి ప్రజల తరఫున నియోజకవర్గ అభివృద్ధికి కావల్సిన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఇటీవల హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వాస్పత్రులను సందర్శించిన వెంకట్.. కార్డియాలజిస్టు(గుండె వైద్య నిపుణుడు) ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. దాంతో పాటు హన్మకొండ, కరీంనగర్ జిల్లాకేంద్రాల మధ్యన ఉన్న హుజూరాబాద్ లో మెడికల్ కాలేజీ ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు సైతం వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు.వైద్యం పేదలకు భారం కాకూడదనే..వైద్యం ప్రజలకు భారం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వాలు పని చేయాలని సబ్బని వెంకట్ కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపైన సర్కారు చిత్తశుద్ధితో దృష్టి సారించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే వైద్య సిబ్బందికి ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహించాలని ప్రతిపాదించారు. సాధారణ స్కూల్ బస్సు డ్రైవర్ కు సైతం ఫిట్ నెస్ టెస్ట్ నిర్వహించిన తర్వాతనే చోదకుడిగా అవకాశం కల్పిస్తారని, ఈ నేపథ్యంలోనే ప్రజల ఆరోగ్య సంరక్షకులుగా ఉండాల్సిన ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అంటున్నారు. దాంతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నాయకులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్తున్నారు. పదునైన మాటలతో ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్నారు. యువతలో బలమైన ఇమేజ్ కలిగిన వెంకట్.. యువతను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు తన వంతు సాయం చేస్తున్నారు. దివంగత కోచ్ లవణ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ తన సొంత ఖర్చుతో నిర్వహించిన సబ్బని వెంకట్.. ఇటీవల హాకీ టోర్నమెంట్ నిర్వహణకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద యువతి మానస కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇప్పించారు. తన అనుయాయుల ద్వారా సదరు యువతికి రూ.2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ క్రమంలోనే హుజూరాబాద్ స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ ఇన్‌చార్జిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీపై హితవు పలికారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యేనో, ఎంపీనో, నాయకులో అవసరం లేదని పంచాయతీ కార్యదర్శి సైతం అవి అందజేయవచ్చునని, నాయకులు, ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన విషయాలపైన మాట్లాడాలని, సంబంధిత శాఖల మంత్రుల వద్దకు వెళ్లి ప్రతిపాదనలు అందించాలని సూచించారు. కాగా, సబ్బని వెంకట్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. ఎలాంటి పదవి లేనప్పటికీ ప్రజల తరఫున అభివృద్ధిని కాంక్షిస్తూ తన గళాన్ని వినిపిస్తున్న" వెంకట్" భవిష్యత్తులో నాయకుడిగా డెఫినెట్‌గా ఎమర్జ్ అవుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణులను నియమించాలని కోరుతూ హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహకు వినతి పత్రం సమర్పించారు. త్వరలో కార్డియాలజిస్టులను నియమిస్తామని మంత్రి హామీనిచ్చినట్టు వెంకట్ వెల్లడించారు.

## అయ్యప్ప మాలధారణ పవిత్రమైనది





అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రలో మాజీ ఎంపీటీసీ, మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్యగౌడ్ ఇంటిదగ్గర అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేరి రాంరెడ్డి పరిగి బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు ఆంజనేయులు,దోమ మండలం పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ బృంగి హరికృష్ణ,మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్,రైతు సమితి అధ్యక్షులు కేబీ రాజు,టీచర్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లు అంతారం మొగులయ్య,మాజీ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, మాలే నర్సింలు,మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్,గ్రామ అధ్యక్షులు బృంగి శ్రీశైలం,గండి రాములు, ప్రధాన కార్యదర్శి జెట్టి గళ్ళ వెంకటయ్య,మాజీ వార్డ్ నెంబర్ లక్ష్మీ వెంకట్ రాములు,నాగని బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా కలిసిన అమడాపురం రాజు గౌడ్





ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వారినివాసంలో, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి మల్లు నందిని గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం జరిగింది. అమడాపురం రాజు గౌడ్, ప్రగతి భవన్‌లో ప్రత్యేకంగా వారిని కలుసుకొని అభినందనలు తెలిపారు.మల్లు నందిని గారికి పుష్పగుచ్ఛం అందజేస్తూ ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని ఆకాంక్షించారు.

## పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా పామనగుండ్ల వెంకన్న

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడు మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా పామనగుండ్ల వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మురళి చారి సమక్షంలో, డైరెక్టర్లంతా పామనగుండ్ల వెంకన్నను పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి, సీఈవో సాయికుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ శివకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూకంపంతో ఇల్లు ధ్వంసమయిందని తహశీల్దార్ వనజాకు వినతి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



ప్రకృతి వైపరీత్యం కారణంగా భూకంపం వచ్చి తన ఇల్లు ధ్వంసం అయిందని తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ అనే వృద్ధురాలు బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడ తహశీల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఉదయం 7 గంటల 27 నిమిషాలకు తాను ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా భూకంపం రావడంతో ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయని వినతిలో పేర్కొంది. అదేవిధంగా ఇంట్లో ఉన్న వంట సామాగ్రి కిందపడి పోయాయని, ఆందోళనతో బయటకు పరుగులు తీసినట్లు వినతిలో పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం దయవుంచి ఆదుకోవాలని తహ సిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసిల్దార్ విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు గా చిట్టెం సాయి




వెంకటాపురం // ప్రజా గోతుక // డిసెంబర్ (04) :

రాష్ట్రం లో బుధవారం వెలువడిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షునిగా వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన చిట్టెం సాయికృష్ణ అత్యదిక ఆన్ లైన్ ఓట్ల ద్వారా ఎన్నికయ్యారు.మన ప్రజాప్రభుత్వ ప్రజా విజయోత్సవల వేడుకల సంధర్బంగా ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఎన్నికైన చిట్టెం సాయికృష్ణ గారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియచేశారు



## తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతి

ఘన నివాళులర్పించిన : వనమా, రేగాప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 4/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(రామవరం) తెలంగాణ ఉద్యమకారుడు మోర భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఉద్యమ కారుని స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహాన్నికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు , వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు గ్రంథాల మాజీ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్ నివాళులర్పించారు.వనమా తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్ అంబుల వేణు, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్,అహ్మద్, మసీద్, అరుణ్, గౌస్, సురేందర్, మరియు కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నందిని అమ్మ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేసి అన్నదానం నిర్వహించిన యరమల పూర్ణచంద్రరెడ్డిపలు అనాథ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర సరుకుల పంపిణీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఉపముఖ్యమంత్రివర్యులు ,పేదల పాలిటి పెన్నిధి గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పేదల పక్షపాతి శ్రీమతి మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకలను ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేకు కత్తిరించి అనంతరం పండ్లు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను కాంగ్రెస్ నాయకులు యరమల రామచంద్రారెడ్డి అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి మల్లు నందిని అమ్మ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించి నిత్యవసర సరుకులు అందజేసిన యర్రమల పూర్ణచంద్రారెడ్డికి మరియు కాంగ్రెస్ నాయకులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# మొద్దు నిద్రలో రేవంత్ సర్కారు

ప్రజా గొంతుక డిసెంబర్ 4 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




పీఏ పల్లి మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఫుడ్ పాయిజన్ కి గురయ్యారని తెలుసుకొని తెలుసుకున్న బిఆ %స్రజ%ర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుండి విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది వరస గా ఫుడ్ పాయిజింగ్ తో పిల్లలు విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతూ వారి తల్లిదండ్రులు కంటిమీద కునుకు లేకుండా, భయం భయంగా జీవించే పరిస్థితులు వచ్చాయని వరుస సంఘటనలు జరుగుతున్న రేవంత్ రెడ్డి సర్కారు కనీసం స్పందించకపోవడం సమీక్షించకపోవడం బాధాకరం సిగ్గుచేటని నిన్న పీఏ పల్లి లోని మోడల్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ అయి ఏడుగురు విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు నిన్న సాయంత్రం జరిగిన ఘటన మరువక ముందే పీఏ పల్లి మోడల్ స్కూల్లో ఈరోజు ఉదయం మళ్లీ ఇంటర్ చదువుతున్న అమ్మాయి ఫుడ్ పాయిజన్ గురడం ఎంతో అందోళన కలిగించేటువంటి విషయం నిన్న జరిగిన సంఘటనతోనైనా కనీసం కనువిప్పు కలగని ఈ ప్రభుత్వం ఉదయం మళ్లీ అదే స్కూల్లో మరొక విద్యార్థినికి ఇట్లా జరగడం అంటే ఈ ప్రభుత్వం ఎంత మొద్దు నిద్రలో ఉందో మనం అర్థం చేసుకోవచ్చు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన బిఆర్ఎస్ పార్టీ పైన లేని పోనీ నిందలు వేస్తూ దీని వెనుక గత ప్రభుత్వం హస్తముంది ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది అని ఆరోపించడం సిగ్గుచేటు అని ప్రవీణ్ కుమార్ గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం %ఖజ=% ఆధ్వర్యంలో చేసినటువంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు సాధించినటువంటి ఘనతలు మీ కంటికి కనబడడం లేదా మీ కంటికి కనబడకపోతే విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను అడిగి తెలుసుకోండి కానీ ఇలాంటి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలోచన చేయాలి విద్యార్థులతోని కూడా రాజకీయం చేయడం ఎంత నీచాతి నీచమైన మీ రాజకీయ ఆలోచన విధానాన్ని ఖండిస్తున్నాము గురుకులాలను కేజీబీవీలను మోడల్ స్కూల్ లను హెచ్ఎంఎస్ హాస్టల్ లను సందర్శించి వాటిపై సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేస్తూ ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలి పాలన గాలికి వదిలేసి ఢిల్లీ టూర్లు కొడుతున్నారు ముఖ్యమంత్రి ఒక విద్యాశాఖ మంత్రిని ఇంతవరకు నియమించలేకపోయారు విద్యాశాఖ మంత్రి ఉంటే కనీసం సమీక్ష అయిన చేసే వారు కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ పైన చేసినటువంటి ఆరోపణలు ఏవైతే ఉన్నాయో అవి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫస్టు మీరు విద్యాశాఖ మంత్రిని నియమించుకోండి మీలాగా పదవుల కోసము పాకులాడే వ్యక్తి కాదు ప్రవీణ్ కుమార్ తన గొప్ప పదవిని ఐపీఎస్ ఆఫీసర్ ఉద్యోగాన్ని విలువైన జీవితాన్ని త్రుణపాయంగా వదిలేసి ప్రజా జీవితంలోకి వచ్చి ప్రజలకు సేవ చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి మానవతవాది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారి పైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటు మీరు ఒక గిరిజన మంత్రిని నియమించుకోలేకపోయారు మీరు రేవంత్ రెడ్డి దగ్గర మెప్పు పొందడం కోసం ప్రవీణ్ కుమార్ పైన లేని పోని ఆరోపణలు చేయొద్దని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోట్ట మురళి, తరి గోవర్ధన్, జగ్రు నాయక్, అందుగుల సైదులు, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా నరేందర్ గౌడ్ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ

**నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, అన్నా వదినమ్మలకు రుణపడి ఉంటాను అయ్యప్ప**

**రాజేంద్రనగర్ డిసెంబర్ 5 (ప్రజా గొంతుక )**




శంషాబాద్, ఆర్బి నగర్: శ్రీ మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆర్ బి నగర్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ గురు స్వామిగారి 18వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుక శంషాబాద్ మున్సిపాలిటీలోని ఎం ఎం ఆర్ గార్డెన్ లో మహేష్ గురు స్వామి నడిపించారు. శ్రీ శ్రీ గిరీష్ నాయర్ గురు స్వామి ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప నామస్మరణలు, భక్తి భావనలతో పరిసరాలు మారుమోగాయి. భక్తులు అయ్యప్ప నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రోచ్చారణలు, భజనలతో భక్తి మైమరిపించింది. ఉగ్ర నరసింహుడు, శివపార్వతులు, హనుమంతుడు వంటి దేవతామూర్తుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలు భక్తి పారవశ్యంలో లీనమయ్యేలా భక్తులను ఆకర్షించాయి. 18 సంవత్సరాలు మాల ధారణ పూర్తి చేసిన స్వాములను నరేందర్ గౌడ్ స్వయంగా శాలువాలతో, పూలమాలలతో సత్కరించి, వారి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ గురు స్వామి మాట్లాడుతూ. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, మా అన్నలు, వదినల పట్ల నేను గర్విస్తున్నాను. డబ్బు, సంపదలు మన జీవితంలో అంత ముఖ్యమైనవి కావు. ఇలాంటి మంచి కుటుంబం ఉండటం నా దైవ ఆశీర్వాదంగా భావిస్తున్నాను" అని భావోద్వేగంగా తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ మహా పూజకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహా పూజ అనంతరం అన్నదానం నిర్వహించి, భక్తులకు ప్రత్యేక మహాప్రసాదం పంపిణీ చేశారు. ఈ మహా పడిపూజతో ఆర్ బి నగర్ భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. అయ్యప్ప స్వామి భజనలు, ప్రత్యేక అలంకరణలు, నాదస్వరాలు, డప్పుల శబ్దాలతో పూజా వైభవం మరింతగా నిలిచింది. ఈ 18వ మహా పడిపూజ విజయవంతంగా పూర్తయింది. నరేందర్ గౌడ్ నాయకత్వంలో జరిగిన ఈ వేడుక సాంప్రదాయాలను, భక్తి భావనలను నిలబెట్టడం లో ప్రముఖ పాత్ర పోషించింది. భక్తుల ఐక్యతకు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఈ పూజ నిలిచింది. ఈ పూజా కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. గణేష్ గుప్తా, మార్కెట్ నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు పిల్లన గోవిల సంజయ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిలాడి లేడి వలపు వలకు..బలైన వాజేడు ఎస్ఐ హరీష్

వాజేడు // ప్రజా గొంతుక // డిసెంబర్ (04):



ముళ్లకట్ట అంతర్రాష్ట్ర వంతెన పక్కనే ఉన్న ప్రైవేట్ రిసార్టులో ఎస్సై హరీశ్ సోమవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో గదిలో ఓ యువతి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే రక్తపు మడుగులో విగతజీవి గా ఉన్న హరీశ్ మృతదేహంపై ఓ యువతి పడి రోదించిన ఫొటో లు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఘటన అనంతరం పేరూరు పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసస్టేషన్‌కు తరలించారు. సంఘటన ఎలా జరిగింది? ఆ సమయంలో అక్కడ ఆమె ఎందు కు ఉందనే అంశాలపై విచారించారు. ఈ క్రమంలో పలు విస్తుపోయే విషయాలు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ యువతి సూర్యాపేట జిల్లా వాస్తవ్యురాలిగా గుర్తించారు అక్కడి పోలీసులను సంప్రదించగా సదరు యువతి గతంలో ముగ్గురు యువకులకు ప్రేమపేరుతో దగ్గరై పెళ్లికి ఒత్తిడి చేసి వారు ఒప్పుకోకపోవడంతో కేసులు పెట్టించినట్లు తేలింది. ఈమె వేధింపులు భరించలేక ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అతడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ఆమెపై ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసు నమోదైనట్లు సమాచారం. సమాజంలో పలుకుబడి, ఆర్థికంగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని లొంగదీసుకోవడమే పనిగా పెట్టుకున్న ఆ యువతి ఏడాది క్రితం ఎస్సై హరీశ్‌కు ఫోన్‌లో కాంటాక్ట్ అయినట్లు సమాచారం. ఈ క్రమంలో వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి ప్రేమకు దారితీసిందని, అయితే ఆమె గురించి అసలు విషయాలు తెలియడంతో ఆమెతో పెళ్లికి హరీశ్ నిరాకరించాడని సమాచారం. ఈ క్రమంలోనే హరీశ్ కుటుంబసభ్యులు చూసిన సంబంధాన్ని చేసుకునేందుకు అంగీకరించాడని, కానీ తనను పెళ్లి చేసుకోకుంటే రోడ్డుకీడుస్తానని, ఇప్పుడు తాను గర్భవతినని సదరు యువతి హరీశ్‌ను భయపెట్టడంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆయన ఎక్కడ పరువుపోతుందోననే బలవన్మరణానికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఎస్సై హరీశ్ మృతిపై తొలుత అనేక ఊహాగానాలు వినిపించాయి. ఉన్నతాధికారుల వేధింపులు, పని ఒత్తిడి అంటూ ప్రచారమైంది. ఈ నేపథ్యంలో ఆయన మరణానికి దారి తీసిన పరిస్థితులను నిగ్గుతేల్చేందుకు పోలీసు అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో సూర్యాపేట యువతి అసలు బండారం బయటపడింది. కాగా, ఆ యువతిని సోమవారం సాయంత్రమే ఇద్ద రు మహిళా కానిస్టేబుళ్లను ఎస్కార్ట్‌గా ఇచ్చి దూద్యా తండాకు తీసుకెళ్లి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుశాఖలో ఉజ్వల భవిష్యత్తు ఉన్న హరీశ్ జీవితం విషాదంగా ముగిసిపోవడం కుటుంబసభ్యులను, సన్నిహితులను తీవ్రంగా కలచివేస్తోంది.

# కమీషనరెట్ పోలీస్ ఏర్పాట్ చేసిన స్టాల్ సదర్శించిన సీఎం రేవంత్ రెడ్డి .

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం






తెలంగాణ రాష్ట్రం లో మొదటసారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో "పల్లె నిద్ర" కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని చట్టపరిధి లో పరిష్కారం చేస్తూన్న వివరాలు, తీసుకొంటున్న చర్యలు వివరించారు. ఆపరేషన్ గరుడలి పేరు తో నేర, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం "ఆపరేషన్ గరుడ" ప్రారంభం చేసి డ్రోన్ లతో పట్టణం లో పెట్రోలింగ్ నిర్వహిస్తు అసాంఘీక శక్తుల నిర్మూలనకు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, లా అండ్ ఆర్డర్ దృష్ట్యా ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెట్టామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు. గంజాయి%ఎ% నియంత్రణ కు సంబందించి రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘాతో పాటు గతంలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై పిఐటి ఎన్డిపిఎస్ పి.డి.యాక్టు కేసు నమోదు చేసి జైలుకు పంపడం, సాధారణ పి.డి.యాక్టు అమలు గంజాయి రవాణా, అమ్మకాలు వినియోగం జరుగకుండా కేసుల నమోదు తీసుకుంటున్న పటిష్టమైన చర్యలని ముఖ్యమంత్రికి తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ లో షీ టీమ్ ద్వారా తీసుకుంటున్న రక్షణ చర్యలు, అవగాహనా కార్యక్రమాలు, డెకాయ్ ఆపరేషన్ లు నమోదు చేసిన కేసుల గురించి సి ఎం కు సీపీ వివరించారు.

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధుల నిరసన




**ప్రజా గొంతుక / తెలంగాణ బ్యూరో**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొడంగల్ లో నిర్వహించిన ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజు చేరుకున్న సమయంలో, వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, అలాగే 6000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ప్రారంభించి, అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేక నిరసన చేపట్టిన వారంతా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి వికలాంగుల రిజర్వేషన్ గురించి సమాధానం కోరుతూ, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని, అలాగే ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు సుధీర్, కొల్లూరి ఈదయ్య బాబు, గుడిపల్లి సుమతి, కావలి నర్సింహులు, మహమ్మద్ షరీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు. గిద్దె రాజేష్ ప్రభుత్వంపై ఈ నిరసనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా తిరుగుబాటు యుద్ధం ప్రారంభిస్తామని హెచ్చరించారు.

# అంజనా శ్రీ కి రాష్ట్ర అవార్డు ప్రధానం



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి నాగరాజు - గౌతమి కూతురు బొమ్మకంటి అంజన శ్రీ ( జూనియర్ సుధా చంద్రన్ ) జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూచిపూడి నాట్యంతో అందరిని ఆకట్టుకుంది. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య నాట్యాన్ని చూసి అభినందించి అనంతరం అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అంజనశ్రీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, డాన్స్ మాస్టర్ మచ్చ దేవదాస్ పలువురు అభినందించారు.





## వన్యప్రాణులపై సంరక్షణకు అవగాహనా కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ పై విస్డం హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులను అటవీ లోకి తీసుకెళ్లి అడవి ఉండే జంతువులు పక్షులు పర్యావరణ రక్షణ కు దోహద పడుతున్నతీరును ఫారెస్ట్ రేంజ్ అధికారి టి భూమేష్ అవగాహన కల్పించారు,ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటే మానవ మనుగడ సాపీగా ముందుకు సాగుతుంది అని అటవీ రక్షణ కోసం అందరు పాటుపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి పద్మ , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్. ఎస్ మల్లన్న మరియు బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి, సంధ్య, కవిత, రత్నాకర్, పాష తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులు మానసికంగాఎంతో యోగ్యులు.



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

శారీరక వైకల్యాలు ఉన్నప్పటికీ దివ్యాంగులు మానసికంగా ఎంతో యోగ్యులని పాఠశాలసముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాలను పురస్కరించుకొని రాయికల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం మండల సి డబ్ల్యు యస్ యన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ , దివ్యాంగులమని నిరాశ పడవద్దని జీవితంలో వైకల్యాన్ని లెక్క చేయక ఎన్నో విజయాలు సాధించిన దివ్యాంగులను ఆదర్శం చేసుకొని తల్లిదండ్రులు దివ్యాంగులైన తమ పిల్లలను ఆదరించి ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్ పెద్దోళ్ళ సృజన ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ,లక్కాడి రాజారెడ్డి పుర్రె శ్రీనివాస్ వి.గంగరాజం సిఆర్ పి కె.రవీందర్ యంఆర్సి సిబ్బంది వెంకటేశ్వరరావు దివ్యాంగుల పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు దేవర కార్తీక్ ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపుర్/ ప్రతినిధి




జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 9వ తరగతి విద్యార్థి దేవర కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 17 విభాగంలో నిర్వహించబడిన సాఫ్టాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి నిజామాబాదులో డిసెంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బి ప్రసన్న తెలియజేశారు.పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ దేవర కార్తీక్ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు మహర్దశ

కుల్కచర్ల మండలంలో గిరిజన తండాలకు 7 కోట్ల 50 లక్షలతో బీటి రోడ్స్ ప్రారంభం
పరిగి శాసనసభ్యులు డా.టి. రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో గిరిజన తండాలకు 7 కోట్ల 50 లక్షలతో బీటి రోడ్స్ ను పరిగి శాసనసభ్యులు డా.టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంబించినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో కనీసం తారు రోడ్డు లేని మారుమూల తండాలకు 10 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి తండాకు బీటీ రోడ్స్ మంజూరు చేయించి పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడడమే నా లక్ష్యం అని అన్నారు.అదేవిధంగా 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో గిరిజన తండాలకు చాలా అన్యాయం జరిగిందని అన్నారు. ఎర్ర గోవింద్ తాండాకు 94 లక్షల 50 వేలు, హనుమ నాయక్ తాండకు 1 కోటి 40 లక్షలు,బిందెమ్ గడ్డ తండాకు 56 లక్షలు,చెరువు ముందలి తండాకు 1 కోటి 65 లక్షలు,ఎత్తు కాల్వ తాండాకు 56 లక్షలు,చాకలి పల్లి తండాకు 1 కోటి 89 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా మత్స్య సొసైటీ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మాజీ ఎంపీపీ సత్యమ్మ,అధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా నాయకులు గణపురం బచ్చిరెడ్డి,రవీందర్ నాయక్,కార్యదర్శి గోపాల్ నాయక్,మండల నాయకులు,మాజీ ఎంపీపీలు, అధ్యక్షులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగాఅన్నవితరణ.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం లయన్ లీడర్ జీఎల్టీ కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వికాసం వికలాంగుల కేంద్రంలోని చిన్నారులకు అన్న వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ వల్స నీలయ్య, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, కోడూరి సతీష్, ఆడెపు సదానందం, తమ్మనవేణి సతీష్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత - ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్




ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా దోమ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని నర్సరీలో ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు కార్యక్రమనికి డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. విద్యార్థులకు మొక్కల,అడవుల యొక్క ప్రాధాన్యతను వివరించి,పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు.లి ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి. మాలీస్ శివకుమార్ రెడ్డి. గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్. పాల్గొనడం జరిగింది...

## హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

విశ్వహిందూ పరిషత్,ఆర్ఎస్ఎస్ పరిగి పరిరక్షణ సమితి
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా హెడ్ కోర్టులో నిరసన కార్యక్రమానికి మద్దతుగా కుల్కచర్ల మండలం నుండి ఆర్ఎస్ఎస్ పరిగి పరిరక్షణ సమితి సభ్యులు బయలుదేరడం జరిగిందని మల్లేష్ పటేల్,గణపురం రాఘవేందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ హనుమాన్ దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించామని తెలిపారు.హిందూ ఐక్యవేదిక నాయకులు విద్యార్థులు,రాజకీయ పార్టీల నాయకులు,వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు.హిందువుల ఐక్యతను ప్రపంచానికి తెలియజేయడానికి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.బంగ్లాదేశ్ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి అక్కడ హిందువులను రక్షించావని తెలిపారు.బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణగా ఒక ఆర్మీ స్పెషల్ ఫోర్సను ఏర్పాటు చేయాలని వికారాబాద్ హిందువులు డిమాండ్ చేశారు.లేదంటే బారతదేశంలోని హిందువులే బంగ్లాదేశ్ పై దాడిచేసి హిందువులను రక్షించుకుంటామని వారు హెచ్చరించారు.




## భవాని యూత్ ఆధ్వర్యంలో చిన్నారులకు స్వీట్స్ అందజేత

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో భవాని యూత్ ఆధ్వర్యంలో పాలకుర్ల మంజుల 12 వ వర్ధంతి సందర్భంగా చిన్న పిల్లలకు బ్రెడ్, బిస్కెట్, చాక్లెట్ లను భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ కన్వీనర్ బొబ్బిల్ల సుభాస్, అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్, చిట్టంపల్లి జగన్, కొక వినోద్, అంగన్వాడీ టీచర్ కాసాని అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అండర్17క్రికెట్లోరాష్టస్థాయి కి ఎంపికైన కైలాష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం తంగడపల్లి ముసుకు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 క్రికెట్ పోటీలలో చౌటుప్పల్ చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి చింతల కైలాస్ రెడ్డి క్రికెట్ ఆటలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ జి శ్వేత రాష్ట్ర సాయికి ఎంపికైన కైలాస్ రెడ్డిని అభినందించారు. ప్రిన్సిపాల్ శ్వేతా మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో కాకుండా ఆటలలో పాల్గొనేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పి ఈ టి శ్రీశైలం మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో మహిళ మృతి మానవత్వం చాటుకున్న స్థానిక ఎమ్మెల్యే



గోపాల్ పేట:- మండలం లోని మున్ననూర్ గ్రామంలో మంగళవారం ఇంటిముందు వాకిలి ఊడుస్తుండగా కరెంటు తీగలు తెగి మహిళపై పడడంతో మృతి చెందింది. మున్ననూర్ గ్రామానికి చెందిన ఎరుకలి యాదమ్మ (38) భర్త సాయిలు (లేట్) ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మున్ననూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధీరమల్లుయాదవ్, ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి కి తెలుపగా ఆయాన ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వారి కుటుంబానికి 10,000 రూపాయలు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అనాధలైన ఆ పిల్లలకి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని మనో ధైర్యాన్ని ఇచ్చారు. వారితో పాటు మున్ననూర్ గ్రామ అధ్యక్షుడు దీరామల్లు యాదవ్, రమేష్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులుగా కామునిపల్లి జంగయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులుగా కామునిపల్లి గ్రామానికి చెందిన చింతకాయల జంగయ్యను రెండవసారి కుల్కచర్ల మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసిసి అధ్యక్షులు, పరిగి మాజీ ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్బంగా నూతన యువజన కాంగ్రెస్ కుల్కచర్ల మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య మాట్లాడుతూ నాపైన ఉన్న నమ్మకంతొ ఈ పదవిని రెండవ సారి అప్పగించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా యువతను సన్మార్గంలో నడిపించి పార్టీ బలోపేతానికి తోడ్పాడుతానని పేర్కొన్నారు.

## ఆందోల్ మైసమ్మ అమ్మవారికి అభిషేకములు కుంకుమార్చన పూజలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం దండు మల్కాపురం గ్రామం నందు బుధవారం రోజు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా అమ్మవారికి అభిషేకములు మరియు ప్రత్యేక కుంకుమార్చన మరియు సహస్రనామార్చన కార్యక్రమ ములు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో జీవించాలని పూజా కార్యక్రమ ములు నిర్వహించడం జరిగినదని కార్యనిర్వహణాధికారి ఎస్. మోహన్ బాబు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమం నందు దేవాలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేసినారు.

## భూకంప ప్రభావంతో హడలిపోయిన ప్రజలు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 04

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో భూకంప ప్రభావంతో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు ఉన్నట్టుండి భూమి కనిపించడంతో ప్రజలు ఉలిక్కిపడి భయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు ఏం జరిగిందో అర్థం కాక ఇళ్లలోని గిన్నెలు సామాన్లు కింద పడిపోయాయి ప్రజలు భయభ్రాంతులకు గురై హడలిపోయారు కొందరు ప్రజలు అయితే చనిపోతానేమోనని భయపడి ఆందోళన వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు ప్రాధాన్యతఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసేంతవరకు తమ పోరాటం ఆగబోదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో నిర్వహించిన రెండవ రోజు ఆమరణ నిరాహార దీక్షలి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అధ్యక్షుడు పోతురాజు నేతృత్వంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించి 6000 పింఛన్లు వెంటనే పెంచాలని అరగుండ్లు కొట్టించుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందంలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసేంతవరకు తమ పోరాటం ఆగబోదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీలను అన్నింటిని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ కేంద్రంగా ఆయన నిర్వహించిన ఆమరణ నిరాహార దీక్ష బుధవారం రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన సంఘం జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ తో కలిసి కొడంగల్ లోని అంబేద్కర్ వద్దకు చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని నినదిస్తూ సంఘం నేతలతో కలిసి అరగుండు కొట్టించుకొని వినూత్న రీతిలో ప్రభుత్వానికి తన నిరసన తెలిపిన ఆయన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 78 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మెజార్టీ స్థానాలు వస్తే వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నేటి వరకు ఆ హామీని అమలు చేసేందుకు ఎందుకు వెనకాడుతున్నారో వికలాంగుల సమాజానికి సమాధానం చెప్పాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగుల రిజర్వేషన్ తేల్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా తిరుగుబాటు యుద్ధాన్ని ప్రారంభిస్తామని తెలిపిన ఆయన అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించి వికలాంగుల సంక్షేమ శాఖ కు వికలాంగుండే మంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు సంఘం జిల్లా అధ్యక్షులు పోతురాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ షరీఫ్ సంఘం జిల్లా మహిళా నాయకురాలు భూదారి అలివేలు సంఘం దారూర్ మండల అధ్యక్షులు హరిజన్ బాలరాజ్ మండల ఉపాధ్యక్షులు జానీ మహేష్ సంఘం దోమ మండల అధ్యక్షులు మాణిక్య చుక్కయ్య కీతావత్ భాస్కర్ వడిత్య పాండు సంఘం వర్ధన్నపేట అధ్యక్షులు జెట్టబోయిన శ్రీనివాస్ సంఘం రాయపర్తి మండల అధ్యక్షుడు ఇస్లావత్ బాలకృష్ణ మౌనిక సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు తలారి సహదేవుడు చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు వెంకన్న బొమ్మరాజు పెట్ మండల అధ్యక్షులు అబ్బన బోని మందప్ప సంఘం మండల అధ్యక్షులు మాన్య నాయక్ నాయకులు అద్దంకి సైదులు ఇస్లావతు రామచందర్ వడిత్య లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు...

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తోకల శశి కాంత్

గోపాల్ పేట్ :-



మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గోపాల్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మున్ననూరు గ్రామానికి చెందిన తోకల శశికాంత్ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి అయిన అనంతపూర్ గ్రామానికి చెందిన కొమారి యాదగిరి పై 660 ఓట్ల మెజార్టీతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు నాకు ఓటు వేసి గెలిపించిన యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని కార్య కర్తలకు అండగా ఉంటానని ఆయన అన్నారు.

## ధరణి ఉద్యోగుల సంఘం (ఎఫ్.టీ.ఎస్) జిల్లా కమిటీ ఎన్నిక...



ప్రజా గొంతుక బచ్చన్నపేటధరణి ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఈర్ల వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొనగల మహేష్, రాష్ట్ర అధ్యక్షులు చేనగాని పురుషోత్తం, జిల్లా కో ఆర్డినేటర్ రమవత్ రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చన్నపేట ధరణి ఆపరేటర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లను జిల్లాలో అన్ని మండలాల ఆపరేటర్లు ఎన్నిక పద్దతి ద్వారా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ధరణి ఆపరేటర్ల సమస్యలను కృషి చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరణి ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





పెద్దపల్లి జిల్లా పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,సీఎం రేవంత్ రెడ్డి, వరాల జల్లుకురిపించారు.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ వికాసం విజయో త్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. రూ.1000కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. యువ వికాస సభను జ్యోతి ప్రచురణ చేసి ప్రారంభించారు. అనంతరం 9వేల మంది నిరుద్యోగులకు నియామకపు పాత్రలు అందించే కార్యక్రమంలో పదిమంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఏడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ముఖ్య మంత్రి బహిరంగ సభకు జిల్లా నుండి లక్ష మందికి పైగా జనం తరలివచ్చారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు :జిల్లా పరిధిలో చేపట్టే రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 82 కోట్ల రూపాయలతో నిర్మించే పెద్దపల్లి బైపాస్ రోడ్డు, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు, జిల్లా కేంద్రంలో రూ.5 కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణంతోపాటు,రామగుండం నియోజక వర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి, రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించారు.జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపా లిటీల పరిధిలో రూ. 51కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులు,కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ.25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ.7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు, రూ.6 కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ.5 కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు, రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి, మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను ప్రారంభిం చారు. 2.45 కోట్ల రూపాయలతో నిర్మించే గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రికి, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను ప్రారంభిం చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.9 వేల మందికి నియామక పత్రాలు,యువజన వికాస విజయోత్సవ సభలో 9వేల మంది నిరుద్యోగులకు నియామకపు పత్రాలు సీఎం అందించనున్నారు.500మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్- 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారు.4 పోలీస్ స్టేషన్లు, ఆర్టీసీ డిపో మంజూరు.జిల్లా పర్యట నకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పోలీస్ స్టేషన్లో తో పాటు పెద్దపల్లికి ఆర్టీసీ డిపో మంజూరు చేశారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన పెద్దపల్లిలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్ల తో పాటు నూతనంగా పెద్దపల్లి రూరల్, ఎలిగేడు పోలీస్ స్టేషన్లను మంజూరు చేశామని, జీవో సైతం విడుదల చేశామన్నారు.



# ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం

ప్రజా గొంతుక డిసెంబర్ 4 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు ఏర్పాటు చేయాలి :-సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్రాష్ట్రములో వున్నా అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 2(హెచ్ ) ప్రకారం అధికార యంత్రంగం సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అందులో పౌర సమాచార అధికారుల పేర్లు మార్పులు-చేర్పులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.రాష్ట్రములో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(1)బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 17 అంశాల స్వచ్ఛంద సమాచారం వెల్లడించేలా చేయాలి. రాష్ట్రములో వున్నా జిల్లాలో స.హ. చట్టం 2005 ఆర్ టీ ఐ జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలో ఇద్దరు ఆర్ టీ ఐ కార్యకర్తలను సభ్యులుగా నియమించాలి. రాష్ట్రములో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు స.హ చట్టం 2005 పై 3 నెలలకు ఒకసారి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని స.హ. చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ తెలిపారు.సలహాలు సూచనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9885122005

# ముఖ్యమంత్రి చిత్రపటానికి మరియు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కొండాయిపల్లి గ్రామంలో

ప్రజా గొంతుకనూర్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలం లో 2 లక్షల రుణమాఫీలో భాగంగా పరిగి నియోజవర్గం దోమ మండలం, కొండాయిపల్లి గ్రామములో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు ఇందులో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి .గోపాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఆంజనేయులు . పులిందర్ రెడ్డి . వెంకటయ్య . మొగులయ్య రామకృష్ణ రెడ్డి. అలాగే యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్ రమేష్ కలిసి రైతులతో సంబరాల్లో పాల్గొన్నారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రెండు లక్షల రుణమాఫీ 15 ఆగస్టు లోపు పూర్తి చేశారు అలాగే మిగిలిన వారికి. కూడా మాఫీ చేశారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు రైతులు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారుమిగతా ఆరు హామీలు ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తున్నామని ఇప్పటికే ఐదు హామీలను నెరవేర్చామని తెలిపారు..కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు....

# పురపాలక కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మెప్మా ఆధ్వర్యంలో 15 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద 1 కోటి 50 లక్షల రుణాలను అందజేసిన ఎమ్మెల్యే చౌటుప్పల్ పట్టణంలో ఉన్న 50 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి 50,000 చొప్పున 25, 50000 రూపాయల రుణ సదుపాయ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి.మహిళలను లక్షాధికారి చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది.కుటుంబంలో మహిళ బలంగా ఉంటే ఆ కుటుంభం మొత్తం బాగుంటుందనీ అన్నారు..మహిళలకు నెలకు 2500 ఇచ్చే హామీ పై కట్టుబడి ఉన్నాం.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల కొంత ఆలస్యం అవుతుంది.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ పెద్దలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్థామని మేము పదేళ్లు ఓపికపట్టాం , కానీ బిఆర్ఎస్ నాయకులు 1 సం రానికే ఎగిరెగిరి పడుతున్నారుఅధికారం కోల్పోయి మతి భ్రమించి పిచ్చి పిచ్చి మాట్లాడుతున్నారు.మహిళలకు ఇచ్చిన హామీలన్నీ నెరువేరుస్తాం.మహిళలను కోటేశ్వరులను చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది.ఆర్పీలకు జీతాలు వచ్చేలా సీఎం తో చర్చించి సకాలంలో జీతాలు వచ్చేలా చేస్తా.మహిళా శక్తి భవనం వేయి గజాల్లో కట్టిస్తా.గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేయించే బాధ్యత మహిళలే తీసుకోవాలి. మహిళా శక్తి అంటే ఆది శక్తి ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారనీ అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ధర్మసమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎస్పి అధినాయకులు విశారదన్ మహారాజ్ గారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ %ఉ% ఈబిసిప్రజలకు "విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు"సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు మరియు మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో లకు వినతిపత్రాలు అందించిన పిదప ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టింది.. ధర్మ సమాజ్ పార్టీ ప్రధానమైన డిమాండ్లు: 1.ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి మరియు ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూల్ మరియు కాలేజ్ ని నిర్మించాలి. 2.ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ని నిర్మించాలి. 3.ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి. 4.అర్హులైన వారి అందరికీ సాగునీటి సౌకర్యం తో ఒక ఎకరం వ్యవసాయ భూమి ని ఇవ్వాలి. 5.అర్హులైన వారి అందరికి 200గజాల స్థలంతో4గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి అని ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా నాయకులు తెలిపారు

# యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా అనుమగళ్ళ రమేష్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కాంగ్రెస్ పార్టీకి క్షేత్ర స్థాయిలో యువజన కాంగ్రెస్ ప్రధానమైన వెన్నుదన్నుగా పనిచేస్తోంది. అందుకే యువజన కాంగ్రెస్ ఎన్నికలకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఈసారి మొదటిసారి ఆన్లైన్ విధానంలో మండల స్థాయి నుంచి ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో కేశంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోమాల్ పల్లి గ్రామానికి చెందిన అనుమగళ్ళ రమేష్ గెలిచారు. ఆయన దాదాపు 700 ఓట్ల మెజారిటీతో విజయాన్ని సాధించారు.ఈ సందర్భంగా అనుమగళ్ళ రమేష్ మాట్లాడుతూ, తన గెలుపుకు కృషి చేసిన యువతకు, మరియు తనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్గా తెలుగమల సంపత్ కుమార్

శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



నల్ల వారి పెల్లి గ్రామ పంచాయితీ నుండి మొదటిసారిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన తెలుగమల సంపత్ కుమార్ వారికి గ్రామ ప్రజల తరపున, అలాగే అంబేద్కర్ యూత్ అసోసియేషన్ తరపున ఘనంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, సంఘం నాయకులు, మహిళా సంఘం ప్రతినిధులు సంపత్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:తెలుగు మల్లయ్య,కే. పెద్దయ్య,టీ. గౌరయ్య,గజ్జ కృష్ణయ్య,మాడుగుల మండల మహిళా అధ్యక్షురాలు విజయ రెడ్డి,కే. సత్తయ్య,రుద్రాక్ష మల్లయ్య,బీ. జంగయ్య,టీ. చంద్రయ్య,టీ. నరసింహ,టీ. యాదయ్య,బాలగొని వెంకటయ్యతదితరులు.సంపత్ కుమార్ నాయకత్వంలో గ్రామాభివృద్ధికి మరింత దోహదపడే విధంగా అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా ఎలిమినేటి అభినయ్

జిల్లా జనరల్ సెక్రటరీగా చెరుకు మహేష్ సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్ గా కరీముల్లా బేగ్





సూర్యాపేట: యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా కౌన్సిలర్, ఎలిమినేటి అభినయ్, జిల్లా జనరల్ సెక్రెటరీగా చెరుకు మహేష్, సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్ గా కరీముల్లా బేగ్, సూర్యాపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బండ్ల సాయి, సూర్యాపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దంతాల నరేష్, పెన్ పహాడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా భూక్య శివ , ఆత్మకూర్ ఎస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా మల్లెపాక అనిల్, చివ్వెంల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా సదార్ సమీర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని సూర్యాపేట కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పీసీసీ సభ్యులు కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కవిత బాలుగౌడ్, అనంతల యాదగిరి గౌడ్, గండూరి రాధిక రమేష్, వేములకొండ పద్మ, తదితరులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజులరాంబాయమ్మ, గద్దల శిరీష, మంజుల, దివ్య, నాగుల వాసు, నెల్లుట్ల లింగస్వామి, ఆలేటి మాణిక్యం, బెంజారపు రమేష్ గౌడ్, గోపీనాథ్, దేవేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన వర్కింగ్ జర్నలిస్టులు

ప్రజా బంధువు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల ది ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం స్థలం ఇప్పించాలని చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. దోనూరు రాంరెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సౌకర్యార్థం పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం ఐదు గంటల స్థలం ఇప్పించాలని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని టోల్ ప్లాజా వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులు పిసాటి నాగరాజు రెడ్డి ఎస్ శ్రీనివాసులు కే లింగ నాయక్ పల్లపు కృష్ణ ఎర్ర సాని సతీష్ యాదవ్ సిహెచ్ యువరాజు ఎస్ శ్రీను కే శ్రావణ్ కుమార్ శ్రీనివాస చారి డి జగన్ రెడ్డి స్వామినాథం బి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక
గురువారం 05 డిసెంబర్ 2024

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మృతి దేహం లభ్యం

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 04, జవహర్ నగర్.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం లభ్యం. పోలీసుల వివరాల ప్రకారం... ఉదయం 6:45 గంటలకు వికలాంగుల కాలనీలోని ఓపెన్ గ్రౌండ్ వద్ద సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయసు గల ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమాచారం అందిన వెంటనే అక్కడికి వెళ్లి చూడగా అతను చూడగా బెగ్గర్ వలె ఉన్నాడు. అతని ఆనవాలు నలుపు రంగు టీ షర్టు, బ్లూ కలర్ నైట్ ప్యాంటు కలదు, రెండు కాళ్ళ మీద పాత కమిలిన గాయాలు కలవు అదేవిధంగా కుడి చేయి మీద లక్ష్మీ అనే పేరు తెలుగులో ఉన్నది, ఎంఆర్ అనే పేరు కలదు. రెండు చేతుల మణికట్టు వద్ద నలుపు రంగు దారాలు కలవు. అతనికి తల వెనుక భాగంలో గాయం కలదు. బహుశా ఆ గ్రౌండ్లో వాహనాలు పార్కు చేయడం వల్ల అట్టి గుర్తులు వ్యక్తి రాత్రి గ్రౌండ్లో నిద్రపోతున్నప్పుడు ఏదైనా వాహనము తల మీద నుండి పోవడం వల్ల చనిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అక్కడి నుండి వాహనము పోతున్నట్లుగా స్పీడ్ మార్క్స్ కలవు. కావున అట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే పోలీసువారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము తెలిపారు.

# ఉమ్మడి గండీడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాయి తేజ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ డిసెంబర్ 4



మహమ్మదాబాద్: మహబూబ్ నగర్ జిల్లా ఉమ్మడి గండీడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాయితేజ రెడ్డి గెలుపొందారు. ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 14 వరకు నిర్వహించిన ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ముగ్గురు పోటీలో నిలవగా బుధవారం వచ్చిన రిజల్ట్ లో మహమ్మదాబాద్ మండలం వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గిద్దలపాటి సాయితేజ రెడ్డికి మొత్తం113 ఓట్లు రాగా మిగతా ఇద్దరు పోటీదారుల కన్న 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో ఉమ్మడి మండల నాయకులు, యువకులు సాయి తేజ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి తేజ రెడ్డి మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించిన యువతకు అలాగే కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# దీక్షా దివస్ సందర్భంగా శంషాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి


రాజేంద్రనగర్ నవంబర్ 29(ప్రజా గొంతుక )



శంషాబాద్ లో దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ మమ్మద్ అలీ,, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్తీక్ రెడ్డి,కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, కేశంపేట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సభలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ 2009లో తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్షను గుర్తుచేశారు. ఈ దీక్ష తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన కీలకమైన పోరాటం అని అన్నారు. 11 రోజుల పాటు చేసిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించింది.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆయన చెప్పినట్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు పంగనామాలు పెడుతున్నట్లు ఆరోపించారు. ఈ ప్రసంగం ద్వారా అంజయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ, ప్రజలకు చేయాల్సిన హామీలను అమలు చేయాలని కోరారు.సబితా ఇంద్రారెడ్డి కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన పోరాటాలు, తెలంగాణ సాధన కోసం చేసిన కృషిని గుర్తుచేసారు. మానవహారం, చలో ఢిల్లీ, రాజీవ్ రహదారి దిగ్బంధం, వంటావార్పు, రైలు రోకో, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలను ప్రసంగంలో వివరించారు.సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ ఉద్యమంలో మరింత కృషి చేయాలని, రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సభ కేసీఆర్ చేసిన పోరాటాలు, తెలంగాణ సాధన కోసం తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేసింది. సబితా ఇంద్రారెడ్డి ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టి, సమాజ సేవలో మరింత కృషి చేయాలని సూచించారు.

# షాద్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా యండి ఆమేర్ ఎన్నిక

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నిర్ధవెల్లి గ్రామానికి చెందిన యండి ఆమేర్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, తమకు మద్దతుగా నిలిచిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు.యండి ఆమేర్ యువతలో నాయకత్వానికి మంచి ఉదాహరణగా నిలుస్తూ, షాద్ నగర్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విజయం తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా సేవ చేయాలని యండి ఆమేర్ వాగ్దానం చేశారు.

# విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించే వరకు పోరాటం చేస్తాం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం విద్యార్థులకు అన్ని వసతులు కల్పించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున జనగామ జిల్లా ఇంచార్జ్ డా.గదరాజు చందు ఆధ్వర్యంలో బచ్చన్నపేట కస్తూర్బా హాస్టల్ సందర్శనలో భాగంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణరెడ్డితో కలిసి సందర్శనకు హాస్టల్ వద్దకు చేరుకోగా పర్మిషన్ లేకుండా ఎవరిని లోనికి అనుమతించమని గేట్లకు తాళాలు వేశారని బారాస నాయకులు తెలిపారు. కొంతమంది విద్యార్థులను గేటు దగ్గరికి పంపిస్తే వాళ్లతో మాట్లాడదామని ఎంత చెప్పినా విద్యార్థులను రాకుండా రెండు గేట్లకు తాళాలు వేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 33 జిల్లాలలో 33 బిఆర్ఎస్వి బృందాలుగా విడిపోయి గురుకుల బాట పోరాటం తీసుకున్నాం అని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపుగా 43 మంది విద్యార్థులు చనిపోవడం జరిగింది వందలాది మంది విద్యార్థులు హాస్పిటల్లో ఉన్నారు అని,గురుకుల పాఠశాలలోఅసలు ఏం జరుగుతుంది తెలుసుకోవడానికి వస్తే అనుమతి ఇస్తలేరని అన్నారు. కేసీఆర్ తెలంగాణను 10 సంవత్సరాలు పాలించినప్పుడు చిన్న సమస్య కూడా రాకుండా చూసుకున్నాడు .ఈ పేద ఎస్సీ, ఎస్టీ, బిసి నిరుపేద వర్గాల విద్యార్థులు చదువుతున్న పాఠశాలలను ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. మేము ఇక్కడికి వస్తే పోలీసుల ప్రహరీలో మమ్మల్ని నిర్బంధం పెట్టడం జరిగింది అని,మేము ఇక్కడ ఎవరిని ఇబ్బంది పెట్టడానికి రాలేదని కేవలం విద్యార్థులకు ఉన్న సమస్యల్ని తెలుసుకొని అవి ఏమైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి అలాగే ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వడానికి వచ్చామని,కానీ ఇక్కడ ఉన్న పోలీస్ వారు పిల్లలతో మూలకత్ అవటానికి కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు అని అన్నారు.ఇప్పుడు శాంతియుతంగానే చేస్తున్నాం రాబోయే కాలంలో మీరు పిల్లలకి మంచి ఆహారం ఇవ్వాలని మేము కోరుకుంటున్నాం లేని పక్షంలో టిఆర్ఎస్వి కి మా పార్టీ కూడా అండగా ఉండి ఈ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమం నడిపిన అటువంటి పరిస్థితి కి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా ఈదులకంటి ప్రతాపరెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, వేణు, గంధ మల్ల నరేందర్, మధు ప్రసాద్, సందీప్ గౌడ్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడి గా గెలుపొందిన ఎద్దు హరీష్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జరిగిన ఎలక్షన్ లో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ఎద్దు హరీష్ గెలుపొందారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. అనంతరం యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యూత్ కాంగ్రెస్ యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా జనగామ మార్కెట్ కమిటీ చెర్మన్ బానుక శివరాజ్ యాదవ్, జనగామ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, యాదగిరి ,బుచ్చిరెడ్డి ,మేడ సీను, దుర్గేష్ ,మచ్చ ప్రవీణ్, ప్రకాష్, రాజేష్ పాల్గొన్నారు.